Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143




Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 78 | Friday 21.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 78 | శుక్రవారం 21. 02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4



ఢిల్లీ ముఖ్యమంత్రిగా...

## రేఖా గుప్తా ప్రమాణం..

### నాలుగో మహిళా సీఎంగా రికార్డు

ఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :దేశ రాజధాని ఢిల్లీలో 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కాషాయ జెండా రెపరెపలాడింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. నగరంలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేఖా గుప్తా చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణం చేయించారు. ఢిల్లీకి తొమ్మిదో సీఎంగా, నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా రికార్డు సృష్టించారు. అంతకుముందు సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, అతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రులుగా సేవలందించిన విషయం తెలిసిందే. ఇక, సీఎం రేఖా గుప్తాతోపాటు ఆరుగురు

మిగతా 2 లో

పీపీపీ విధానంలో పర్యాటక రంగాన్ని...

## అభివృద్ధి చేస్తున్నాం

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ంలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, రానున్న ఐదేళ్లలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగిన సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ -2025 (ఎస్ఏటీటీ ఈ)లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు

మిగతా 2 లో



రౌడీయిజం చేయడం...

## సరికాదు

జగన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు కౌంటర్




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైసీపీ అధినేత జగన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటనకు వెళ్లడంపై సీఎం మండిపడ్డారు. ఈసీ ఆదేశాలను ఉల్లంఘించి ఇష్టానుసారం చేస్తానంటే కుదరదని చెప్పారు. అక్రమాలు చేస్తా... పోలీసుల రక్షణ ఇవ్వాలంటే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యయుతంగా ప్రవర్తించాలని అన్నారు. రౌడీయిజం చేయడం సరికాదని అన్నారు. ఈ ఏడాది ఎప్పుడూ లేనంతగా మిర్చి రేట్లు పడిపోయాయని చంద్రబాబు చెప్పారు. విదేశాల్లో డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రేట్లు తగ్గాయని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మిర్చి

మిగతా 2 లో

శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు...

## ఇబ్బందులు లేకుండా చూడాలి

### : దేవాదాయశాఖ కార్యదర్శి ఆదేశం



శ్రీశైలం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ఏర్పాట్లను ఏపీ దేవాదాయశాఖ కార్యదర్శి వాడరేవు వినయ్ చంద్ గురువారం పరిశీలించారు. సర్వదర్శనం, శీఘ్ర, అతిశీఘ్రదర్శన క్యూలైన్లు, పాగాలంకరణ ఏర్పాట్లు, కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. క్యూలైన్ల నిర్వహణ

మిగతా 2 లో

ఏపీకి కేంద్రం అన్ని విధాలా...

## అండగా ఉంటుంది

చంద్రబాబు, పవన్ లతో ప్రత్యేకంగా సమావేశమైన మోదీ

ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం

సమావేశానికి హాజరైన మోదీ, అమిత్ షా



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన తర్వాత ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లతో మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏపీలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయని మోదీ అడిగారు. అమరావతి పనుల స్థితిగతులను కూడా అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మోదీ భరోసా ఇచ్చారు. దీనికి చంద్రబాబు, పవన్ ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్డీయే సమావేశం పూర్తైన తర్వాత జాతీయ మీడియాతో పవన్ మాట్లాడుతూ... ఆరోగ్యం బాగోలేకపోవడం వల్లే గత ఎన్డీయే సమావేశాలకు తాను హాజరుకాలేకపోయానని చెప్పారు. ఇప్పటికీ తాను వెన్నునొప్పితో బాధపడుతున్నానని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని... అన్ని హామీలను నెరవేరుస్తామని చెప్పారు.

## మగాళ్ల అందాల గురించి జగన్ మాట్లాడటం... ఆందోళన కలిగిస్తోంది

### : మంత్రి వాసంశెట్టి




అమరాతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేతలు విమర్శలు ఎక్కుపెడుతున్నారు. జగన్ కు సరైన భద్రత కల్పించలేదంటూ వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ... జగన్ ఒక ఎమ్మెల్యే మాత్రమేనని, ఆయన ప్రతపక్ష నేత కాదని అన్నారు. జగన్ కు లండన్ మందులు వికటించినట్టు ఉన్నాయని... మగాళ్ల అందాలు, బట్టలిప్పడం వంటి మాటలన

మిగతా 2 లో

కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి.. ఏపీ జలదోపిడీని...

## అడ్డుకోవాలి

### : మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి,

మిగతా 2 లో

ఐదేళ్లు పని చేయకుండా...

## ఖాళీగా ఉన్నారు

### ఐదేళ్లు దోచుకున్నారు.. బొత్సపై షర్మిల ఫైర్

విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :: వైసీపీ నేత బొత్స సత్యనారాయణపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లుఖాళీగా ఉన్నది ఎవరో, రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్నది ఎవరో రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు అని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వైసీపీపై వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. బొత్స సత్యనారాయణ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుందని ఆక్షేపించారు. నమ్మి అధికారం ఇస్తే ఖాళీగా ఉన్నదెవరో తెలుసునని విమర్శించారు. ఐదేళ్లలో ఎలాంటి పని చేయకుండా రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా దోచుకుతిన్నారని ఆరోపించారు. ఐదేళ్లు కుంభకర్ణుడి లెక్క నిద్ర పోయారని ఎద్దేవా చేశారు. అధికారం

మిగతా 2 లో



# సంపాదకీయం

## పొంచి ఉన్న మరో మహమ్మారి

గులియన్ బారీ సింగ్రోమ్ (జిబిఎస్)? లక్షమందిలో ఒకరిద్దరికి మాత్రమే సోకే ఒక వ్యాధి పేరు ఇది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్, హర్యానాతోపాటు, దక్షిణాది రాష్ట్రాలను ఈ మహమ్మారి వణికిస్తోంది. పాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తోంది. అంటువ్యాధి కానప్పటికీ, అరుదుగా సోకే వ్యాధే అయినప్పటికీ ఇది సోకితే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉండటంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై, వ్యాధి నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాయి. కలుషితమైన నీరు, ఆహారం కారణంగా సోకే జిబిఎస్ సాధారణంగా పెద్దవారిపై మాత్రమే ప్రభావం చూపిస్తుంది. అయితే ఇటీవల బయటపడిన కొన్ని కేసులలో పిల్లలకూ ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారణ కావడమే ఇప్పుడు కలవరం కలిగించే అంశం. ఢిల్లీలో వంద కేసులు వెలుగు చూడగా, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 60 మంది ఈ వ్యాధి బారినపడ్డారు. ఒకే రోజు 11 కేసులు వెలుగు చూడటం వెన్నులో వణుకు పుట్టిస్తోంది. యాభై మంది జిబిఎస్ బారినపడ్డారనీ, వీరిలో ఇద్దరు మృతి చెందారని స్వయంగా ఆ రాష్ట్ర వైద్య ఆరోగ్యమంత్రి ప్రకటించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తాజాగా తెలంగాణలోనూ జిబిఎస్ కాలు మోపినట్లు నిర్ధారణ అయింది. సిద్దిపేట జిల్లాకు చెందిన ఒక మహిళ జిబిఎస్ బారినపడి కన్నుమూయడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఉదర సంబంధిత వ్యాధులకు కారణమయ్యే కాంపైలోబాక్టర్ జెజునీ అనే బ్యాక్టీరియాయే గులియన్ బారీ సింగ్రో మ్‌కూ కారణమవుతోంది. వైద్య పరిభాషలో ఇది ఒక ఆటో ఇమ్యూన్ వ్యాధి. కలుషిత నీరు, ఆహారంతో ఉదరంలోకి వ్యాధికారక బ్యాక్టీరియా ప్రవేశించి, తన ప్రతాపాన్ని చూపిస్తుంది. విరేచనాలు, కడుపు నొప్పి, నీరసంతో మొదలై, రోగ నిరోధక వ్యవస్థను దెబ్బతీయడం ఈ వ్యాధి ప్రత్యేకత. శరీరంలో ఉండే యాంటీబాడీలు సొంత కణజాలాలపైనే దాడి చేసి, నిర్వీర్యం చేస్తాయి. ఫలితంగా నాడీ వ్యవస్థ పనిచేయక, కండరాలు చచ్చుబడతాయి. సకాలంలో గుర్తించి చికిత్స పొందితే బతికి బయటపడే అవకాశం ఉన్నా, ఆలస్యం జరిగితే రోగిని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ ఫెక్షన్ల కారణంగా రోగనిరోధక శక్తి క్షీణించినవారికి జిబిఎస్ త్వరగా సోకుతుందన్న వైద్యుల హెచ్చరికలు నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు. గులియన్ బారీ సింగ్రోమ్ ప్రబలడానికి కుంభమేళా కూడా ఒక కారణం కావచ్చునని ఆయా రాష్ట్రప్రభుత్వాలు అనుమానిస్తున్నాయి. కోట్లాది మంది భక్తులు తరలివచ్చి స్నానాలు ఆచరిస్తూ ఉండటంతో నదీ జలాలు కలుషితమై జిబిఎస్ సోకుతోందన్న వైద్యనిపుణుల మాటలను కొట్టిపారేయలేం. మహారాష్ట్ర సరిహద్దుల్లో కర్ణాటకకు చెందిన రెండు గ్రామాల ప్రజలు ఈ వ్యాధికి గురికావడంతో ఆరా తీయగా ఇటీవల తీర్థయాత్రలకు వెళ్లివచ్చిన కొందరు గ్రామస్థులు జిబిఎస్ బారిన పడినట్లు తేలింది. కాబట్టి ప్రయాగ్‌రాజ్ సహా, గంగానదీ తీర ప్రాంతాల్లో జలశుద్ధికి చర్యలు తీసుకోవడం తక్షణావసరం. పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు గులియన్ బారీ సింగ్రోమ్ వ్యాధి గురించి, వ్యాధి లక్షణాల గురించి అవగాహన కలిగించడం మరీ ముఖ్యం. లేనిపక్షంలో విరేచనాలు, నీరసమే కదాని సొంత వైద్యం చేసుకుని ప్రాణాల మీదకు తెచ్చుకునే ప్రమాదం ఉంటుంది. తీర్థయాత్రలకు వెళ్లి స్వస్థలాలకు చేరుకున్నవారు తమలో ఈ వ్యాధి లక్షణాలు గమనిస్తే, తక్షణమే వైద్యులను సంప్రదించడం మేలు. జిబిఎస్‌కు చికిత్స ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడం గమనార్హం. ఈ వ్యాధికి వినియోగించే ఇమ్యునో గ్లోబ్యులిన్ ఇంజెక్షన్ల ఖరీదు 30 వేల రూపాయల పైమాటే. పైగా ఈ ఇంజెక్షన్లను రోజుకు మూడు చొప్పున ఇవ్వవలసి ఉంటుంది. పేద ప్రజానీకం ఇంతటి ఖర్చును భరించే పరిస్థితి ఉండదు కాబట్టి ప్రభుత్వాలు ముందుకు వచ్చి, ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు, ఇంజెక్షన్లు నిల్వ ఉండేలా చూడాలి. మొక్కై వంగనిది మానై వంగదంటారు. ఇప్పుడిప్పుడే దేశమంతటా వ్యాపిస్తూ, తన ప్రతాపాన్ని చూపిస్తున్న ఈ మహమ్మారి వ్యాధి కోరలు పెరికివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కతాటిపైకి వచ్చి, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే, కరోనా మాదిరిగా ఇది కూడా ప్రజల ప్రాణాలను పెద్ద సంఖ్యలో కబళించే ప్రమాదం ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త!

# శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు...

ప్రణాళికబద్ధంగా ఉండాలని.. ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూ కాంప్లెక్స్‌లో భక్తులకు అల్పాహారం, బిస్కెట్స్ క్రమం తప్పకుండా అందించాలన్నారు. ముఖ్యంగా తొక్కిసలాట జరుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్యూకాంప్లెక్సుల్లో ప్రత్యేకంగా ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఆక్సిజన్ సిలిండర్లు సైతం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కేంద్రంలో ఎప్పుడూ వైద్యసిబ్బంది ఉండాలన్నారు. క్యూలైన్లలో అవసరమైన మేరకు లైటింగ్ ఉండాలని.. క్షేత్ర పరిధిలో పారిశుధ్యపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలన్నారు. మరుగుదొడ్లు సైతం శుభ్రంగా ఉండాలని.. నిరంతరం నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైన అన్నిచోట్ల సమాచార బోర్డులు, సూచిక బోర్డులు ఎక్కువగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్ఎస్ చంద్రశేఖర ఆజాద్, ఈవో ఎం శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి.. ఏపీ జలదోపిడీని...

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే%ౌ% కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది.. ఇప్పటికైనా కళ్లు తెరవాలి..**

నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు.

**నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం..**

యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, ఢిల్లీలో ధర్నా చేద్దాం%ౌ% మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**నీటిని తరలించుకుపోతుంటే శిలావిగ్రహాల్లా చూస్తున్నారు..**

బీఆర్ఎస్ ప్రభుత్వం లేనందువల్ల, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నందువల్ల నీటిని తరలించుకునేందుకు చంద్రబాబుకు సులువు అయింది. ఇష్టం వచ్చినట్లు జలదోపిడీ జరుగుతోంది, ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి పరోక్షంగా సహకరిస్తున్నారు. ఈ ఏడాది ఇవాల్టి వరకు కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదు. కృష్ణా బోర్డు కేంద్రం నియంత్రణలో ఉందా ఏపీ నియంత్రణలో ఉందా అన్న అనుమానం కలుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. నీటిని తరలించుకుపోతుంటే శిలావిగ్రహాల్లా చూస్తున్నారు. అవసరమైతే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉండి ఏం లాభం? కేంద్ర మంత్రిగా ఉండి నీళ్ళు తెస్తారా.. చంద్రబాబుకు వత్తాసు పలుకుతారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

**గురు దక్షిణ చెల్లించుకుంటున్నారేమో?**

ప్రధాని, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఇంటి ముందు ధర్నా చేద్దాం. రాష్ట్రం కోసం ఉపయోగపడని పదవులు ఎందుకు? సందర్భాన్ని బట్టి స్పందించాలి. నాగార్జున సాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలు ఉపసంహరించాలి, లేదంటే శ్రీశైలంలో కూడా పెట్టాలి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చేత కావడం లేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి తెలంగాణ ప్రయోజనాలు కాపాడేలా చూడాలి. ప్రాజెక్టులకు అనుమతులు తేవడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. 15 నెలలు అయినా ప్రాజెక్టులకు అనుమతులు తేవాల్సింది%ౌ% డీపీఆర్‌లు వెనక్కు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగా మేడిగడ్డను పండబెట్టారు, అన్నెళ్లలో మరమ్మత్తులు పూర్తి చేసే అవకాశం ఉన్నా చేయడం లేదు. ఏపీ యథేచ్ఛగా నీరు తీసుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరడం కాదు%ౌ% ఇప్పుడు పోతున్న నీటి గురించి మాట్లాడాలి, కేంద్ర మంత్రి ఇంటి ముందు ధర్నా చేస్తే బాగుంటుంది. కేసీఆర్ ప్రతినిత్యం సమీక్ష చేసేవారు%ౌ% ఇప్పుడు సీఎం, మంత్రి కనీసం పట్టించుకోవడం లేదు. గత పాలకుల పుణ్యం కారణంగానే తెలంగాణకు 299 టీఎంసీల తాత్కాలిక కేటాయింపు జరిగింది. తెలంగాణకు 575 టీఎంసీల నీరు తెచ్చుకునేందుకు సెక్షన్ 3 దోహదపడుతుంది. కేవలం నిర్లక్ష్యం, వైఫల్యం, లొంగిపోయిన కారణంగానే నీటి దోపిడి. రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య పరోక్ష సంబంధం%ౌ% గురు దక్షిణ చెల్లించుకుంటున్నారేమో? రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాలి, మేమూ కలిసి వస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా...

మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. పర్వేశ్ వర్మ, ఆశిష్ సూద్, మంజీందర్ సింగ్ సిర్సా, పంకజ్ సింగ్, కపిల్ మిశ్రా, రవీంద్ర ఇంద్రజ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రామ్‌లీలా మైదానంలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, ధర్మేంద్ర ప్రదాన్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ సహా 12 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, బీజేపీ నేతలు, వ్యాపార, సినీ ప్రముఖులు హాజరయ్యారు.

అంతకుముందు సీఎం రేఖా గుప్తా తన నివాసం నుంచి భారీ ర్యాలీగా రామ్‌లీలా మైదానానికి చేరుకున్నారు. మార్గం మధ్యలో మార్గట్ వాలే బాబా టెంపుల్‌లో పూజలు చేశారు. ఇదిలా ఉండగా.. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా రామ్‌లీలా మైదానం వద్ద 25 వేల మందితో భారీ భద్రత ఏర్పాటు చేశారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ భద్రతను నిర్వహించారు.

**ఎవరీ రేఖా గుప్తా? :**

ఢిల్లీకి కాబోతున్న నాలుగో మహిళా ముఖ్యమంత్రి రేఖా గుప్తా. ఇంతకుముందు సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, ఆతిశీ మహిళా సీఎంలుగా పని చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి బందన కుమారిపై 29 వేల ఓట్ల భారీ మెజారిటీతో షాలిమార్‌బాగ్ నుంచి రేఖా గుప్తా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ఎన్నికవడం ఆమెకు ఇదే మొదటిసారి. విద్యార్థి దశ నుంచి ఆర్ఎస్ఎస్ అనుబంధ విద్యార్థి విభాగం ఏబీవీపీలో ఆమె చురుగ్గా పని చేశారు. 1996లో ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మూడుసార్లు కౌన్సిలర్‌గా, ఒకసారి మేయర్‌గా పని చేశారు. ప్రస్తుతం ఆమె బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. 1974లో హర్యానాలోని జింద్ జిల్లా నందగఢ్ గ్రామంలో రేఖా గుప్తా జన్మించారు. ఆమె తండ్రి ఎస్బీఐ అధికారిగా ఢిల్లీకి బదిలీ కావడంతో రేఖా గుప్తా కుటుంబం ఇక్కడ స్థిరపడింది. కాగా, ఇటీవలే జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గానూ బీజేపీ 48 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఇక కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. ఈ ఎన్నికల్లో గెలుపుతో దాదాపు 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కమలం పార్టీ ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

**శీష్ మహల్‌ను మ్యూజియంగా మారుస్తాం : రేఖా గుప్తా :**

ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై కొనసాగుతున్న సస్పెన్స్‌కు తెరపడింది. షాలిమార్‌బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేఖా గుప్తా ను ముఖ్యమంత్రిగా బీజేపీ అధిష్ఠానం బుధవారం ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా ఆమె ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వివాదాస్పదంగా మారిన 'శీష్ మహల్' గురించి స్పందించారు. సివిల్ లైన్స్‌లో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ బంగ్లా 'శీష్ మహల్'ను ముఖ్యమంత్రి అధికారిక నివాసంగా ఉపయోగించేవారు. అయితే, గత కేజ్రీవాల్ హయాంలో ఆ మహల్ తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన రేఖా గుప్తాని బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ బంగ్లాలో ఉంటారా..? అని మీడియా పశ్నించింది. దీనికి ఆమె 'లేదు.. లేదు' అంటూ సమాధానం ఇచ్చారు. అంతేకాదు.. 'శీష్ మహల్'ను మ్యూజియం గా మారుస్తామని వెల్లడించారు. తనను సీఎం పదవికి ఎంపిక చేసినందుకు ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రధాని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చనున్నట్లు స్పష్టం చేశారు. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన అధికార నివాసం 6, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డు బంగళా విస్తరణ, మరమ్మతులు, అలంకరణల కోసం అధికంగా ఖర్చు పెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. 2015 నుంచి గత అక్టోబర్ వరకు ముఖ్యమంత్రిగా ఆ బంగళాలో అరవింద్ కేజ్రీవాల్ నివసించారు. ఢిల్లీ సీఎం అధికార నివాసాన్ని దాదాపు రూ.80 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు బీజేపీ ఆరోపిస్తోంది. ఆధునీకరణంలో భాగంగా టాయిలెట్‌లో గోల్డెన్ కమోడ్, స్విమ్మింగ్ పూల్, మినీ బార్ వంటివి ఏర్పాటు చేసుకున్నారని బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. ఈ బంగ్లాను పునరుద్ధరించడంలో పెద్ద స్కామ్ జరిగిందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసింది. అవినీతి జరిగినట్లు వచ్చిన ఆరోపణలతో ఆ బంగళాకు శీష్ మహల్ అని బీజేపీ పేరు పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓడిపోవడానికి 'శీష్ మహల్' అంశం కూడా ఓ ప్రధాన కారణమే.

# రౌడీయిజం చేయడం...

ఎగుమతులు ఎందుకు తగ్గాయో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాగు ఖర్చులను రియలిస్టిక్ గా వేసి ధరలు నిర్ణయించాలని అన్నారు. దీనిపై కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో చర్చించామని తెలిపారు. ధరల స్థిరీకరణకు ఏం చేయాలో ఆలోచిస్తామని చెప్పారు. కేంద్ర వాణిజ్యశాఖతో మరిన్ని సంప్రదింపులు జరుగుతాయని తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో పోలవరం ప్రాజెక్టు గురించి చర్చించామని చంద్రబాబు వెల్లడించారు. 2027లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వ చేతకానితనం వల్ల కేంద్ర నిధులను వాడుకోలేకపోయామని విమర్శించారు. అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

# ఐదేళ్లు పని చేయకుండా...

అనుభవిస్తూ ఖాళీగా కూర్చున్నారని మండిపడ్డారు. పార్టీ పాలసీకి, తండ్రి ఆశయాలకు విరుద్ధంగా బీజేపీకి దత్తపుత్రుడిగా మారారని విమర్శించారు. ప్రజల సంపదను ప్యాలెస్‌కు మళ్లించుకున్నారని విమర్శించారు. ఐదేళ్లు ఖాళీగా ఉండి ఎన్నికల ముందు సిద్ధం అంటూ బయటకు వచ్చారని తెలిపారు. ఐదేళ్లు పని చేయకుండా ఖాళీగా ఉన్నారని తెలిసి ప్రజలు మిమ్మల్ని పనికి రాకుండా చేశారని మండిపడ్డారు. 151 సీట్ల నుంచి వైసీపీని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. అయినా కూడా మీ వైఖరీలో మార్పు రావడం లేదని విమర్శించారు. చివరకు ప్రతిపక్ష హోదా లేకుండా ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. మిర్చి రైతుల కష్టాలపై వైసీపీ కంటే ముందుగానే కూటమి ప్రభుత్వాన్ని తాము ప్రశ్నించామని తెలిపారు. రేట్ల హెచ్చుతగ్గులపై రైతు నష్టపోకుండా రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు తీసుకురావాలని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశామని అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా పెట్టుబడి సహాయం రూ.20 వేలను వెంటనే అమలు చేయాలని తాము డిమాండ్ చేశామన్నారు. ప్రతి నెల కూటమి హామీలపై ఏపీ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని గుర్తుచేశారు. అసెంబ్లీలో అడిగే అవకాశం కాంగ్రెస్ పార్టీకి లేదు కాబట్టి.. 11 సీట్లతో అసెంబ్లీకి వెళ్లే అవకాశం మీకుంది కాబట్టి.. వైసీపీని శాసన సభకు వెళ్లాలని డిమాండ్ చేశామన్నారు. రైతుల పట్ల కూటమి నిర్లక్ష్యాన్ని సభ వేదికగా ఎండగట్టాలని వైసీపీని అడిగామని అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే, వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లాలని కోరితే.. ప్రజల పక్షాన నిలబడాలని అడిగితే.. వ్యక్తిగత అజెండా అంటూ వైసీపీ నేతలు భుజాలు తడుముకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రజలకు సమాధానం చెప్పకుండా దాటవేయడం మీ అవివేకానికి నిదర్శనమని ఆక్షేపించారు. మళ్లీ మళ్లీ వైసీపీని అడుగుతూనే ఉంటామని స్పష్టం చేశారు. అసెంబ్లీకి వెళ్లే అంశంపై వైసీపీ పాలసీ ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంట్లో కూర్చొని ప్రెస్ మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మీకు ఓట్లు వేసిందని విమర్శించారు. దమ్ముంటే తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ షర్మిల సవాల్ విసిరారు.

# మగాళ్ల అందాల గురించి ...

మాట్లాడుతుండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. జైలు యాత్రలతో జగన్ కు ఖైదీలు, వారి కుటుంబ సభ్యుల్లో మంచి క్రేజ్ వచ్చిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... 14 ఏళ్లు సీఎంగా పని చేసిన చంద్రబాబుకు జగన్ ఎలాంటి భద్రత కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులపై రాజకీయ స్వలాభం కోసం జగన్ కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో గొంతెత్తలేని వ్యక్తికి రోడ్లపై హంగామా ఎందుకని ఎద్దేవా చేశారు. రైతుల గురించి జగన్ మాట్లాడటం రాజకీయ డ్రామాలో భాగమేనని చెప్పారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... గుంటూరు జిల్లాలో రోజుకొక వైసీపీ నేత పార్టీని వీడుతున్నారని... దీంతో తీవ్ర ఆందోళనలో ఉన్న జగన్ బలప్రదర్శన చేపట్టారని విమర్శించారు. అల్లరి మూకలతో వచ్చిన జగన్... మిర్చి యార్డులో రైతులను ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. రైతులు కష్టపడి పండించిన మిర్చిని వైసీపీ వాళ్లు తొక్కి నాశనం చేశారని విమర్శించారు. యార్డులో మిర్చి నష్టపోయిన రైతులకు జగన్ క్షమాపణ చెప్పి, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# పీపీపీ విధానంలో ...

పర్యాటక రంగంలో ఉత్తేజం నింపేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిందని, తద్వారా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకరంగానికి కూడా వర్తిస్తాయని తెలిపారు. ఏపీలో పర్యాటక అభివృద్ధి కోసం నూతన టూరిజం పాలసీ 2024-29ని తీసుకువచ్చామని వివరించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజం సర్క్యూట్‌లు, యాంకర్ హబ్‌లు, థీమాటిక్ అప్రోచ్ ఏర్పాటు, అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన వంటి విభిన్న కార్యక్రమాలు, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయిజ్, బీచ్, కోస్టల్, సీప్లేన్, ఫిల్మ్ టూరిజంను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. పర్యాటక రంగం ద్వారా 15 శాతం ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఆహ్లాదంగా ఉంటూ ఎక్కువ రోజులు గడిపేలా మెరుగైన సేవలు, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి దుర్గేశ్ అన్నారు.

# జగన్‌కు పిచ్చి ముదిరి డ్రామాలాడుతున్నారు : మంత్రి

అమరావతి, **బాధ్యత న్యూస్ ::** రైతన్నల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డికి లేదని మంత్రి ఎస్ సవిత విమర్శించారు. రెండు రోజులు ఏపీకి వచ్చి అల్లర్లు సృష్టించి తిరిగి బెంగళూరు వెళ్లి జగన్ రెడ్డి పబ్జీ ఆడుకుంటారని ఎద్దేవా చేశారు. ఇవాళ(గురువారం) మంత్రి సవిత తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... వైసీపీ ఉనికిని కాపాడేందుకే జగన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల నియమావళి గురించి పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి తెలియదని చెప్పారు. వైసీపీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని.. అయినా జగన్ తీరులో మార్పు రావడం లేదని అన్నారు. రైతుల వేషంలో వైసీపీ మూకలు మిర్చి యార్డుకు వచ్చారన్నారు. 2017లో మిర్చి ధర రూ.7 వేలుగా ఉన్నప్పుడు రైతు నష్టపోతాడని రూ.1500 క్వింటాకు బోనస్ ఇచ్చి రైతులను చంద్రబాబు ఆదుకున్నారని గుర్తుచేశారు. జగన్ రెడ్డి పెట్టిపోయిన రూ.1680 కోట్ల ధాన్యం బకాయిలను తాము విడుదల చేశామని తెలిపారు. పోలీసులపై జగన్ రెడ్డి వాడిన భాష సరైనది కాదని అన్నారు. పిచ్చి ముదిరితే మరోసారి లండన్ వెళ్లి టాబ్లెట్స్ డోస్ పెంచుకోవాలని సలహా ఇచ్చారు. నారా భువనేశ్వరిని అసభ్యకరంగా మాట్లాడిన అరాచకవాది కోసం మరో అరాచకవాది పరామర్శకు వెళ్లడం విచిత్రంగా ఉందని విమర్శలు చేశారు. అన్ని వ్యవస్థలను, శాంతిభద్రతలను నాశనం చేసిన జగన్ రెడ్డికి ఈ మంచి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం చూసి జీర్ణించుకోలేక జగన్ రెడ్డి తమ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. నిజంగా జగన్ రెడ్డి ప్రజాపక్షపాతి అయితే అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. తప్పకుండా అతనికి మైక్ ఇస్తాం.. ప్రతీ విషయంపై చర్చించిస్తామని మంత్రి ఎస్ సవిత తెలిపారు.



## వ్యాయామలు సంపూర్ణ ఆరోగ్యానికి ....

# దివ్య ఔషధాలు


### ఎస్.సి. వి నాయుడు




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: శ్రీకాళహస్తిలోని విక్రమ్ టెన్నిస్ అకాడమీ లో జరుగుతున్న నేషనల్ సీనియర్ సిటిజన్స్ టెన్నిస్ పోటీల్లో విజేతులకు బహుమతుల ప్రధానోత్సవంకు మాజీ ఎమ్మెల్యే లు ఎస్.సి.వి నాయుడు,ముని రామయ్య లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొని జాతీయ సీనియర్స్ టెన్నిస్ పోటీల్లో విశేష ప్రతిభ చూపిన విజేతలకు బహుమతుల ను మాజీ ఎమ్మెల్యే లు ఎస్ సి వి నాయుడు,మునిరామయ్య లు ప్రదానంచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యనీ పెంపొందించడంతో పాటు మానసికల్లా సంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగిస్తాయ న్నారు. ఏ వయసులో అయినా వ్యాయా మం చేయడం సంపూర్ణ ఆరోగ్యానికి దివ్య ఔషధాలని అన్నారు. శ్రీకాళహస్తి పేరు ప్రఖ్యాతలు మరోసారి జాతీయ అంతర్జా తీయ స్థాయిలో నిలబెట్టే విధంగా విక్రమ్ టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీలు జరగడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ టెన్నిస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, స్థానిక సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## జయమ్మకు .....

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి నివాళి



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: పులిచెర్ల మండలం పాపిరెడ్డిగారిపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగల్ విడో అధ్యక్షుడు రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, గారి మాతృమూర్తి పెద్దిరెడ్డి కుటుంబంకు సమీప బంధువు జయమ్మకు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి దంపతులు నివాళులర్పించారు. ఆదివారం పాపిరెడ్డిగారిపల్లెలో నిర్వహిం చిన దశదిన కర్మ కార్యక్రమంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు పాల్గొని జయమ్మ చిత్రపటానికి నివాళు లర్పించా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పులిచెర్ల ఎంపీపీ సురేం ద్రనాథరెడ్డి,పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, రొంపిచర్ల ఎంపీపీ పురుషోత్తం రెడ్డి,మూరంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పోశం రాజశేఖర్ రెడ్డి,సానే నాగరాజ ప్రసాద్, డి ఎస్ గోవిందరెడ్డి, ముర్వత్ బాషా, రమణారెడ్డి, లోకనాథ రెడ్డి, కేశవులు రెడ్డి, రాజమూర్తి కృష్ణమూర్తి మరియు ఇతర వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొని జయమ్మకు నివాళులర్పించారు.

## బీసీ కార్పొరేషన్ ఋణాలకు....

# ఎంపిక ప్రక్రియ

### ధ్రువీకరణపత్రాలు (ఒరిజినల్స్)తో దరఖాస్తు దారులు హాజరు కావాలి. ఎంపీడీఓ ప్రసాద్



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: వెనుకబడిన తరగతుల (బీసి కార్పొరేషన్) ఋణాలకు సంబందించి,వరదయ్యపాలెం మండలం లోని బ్యాంకుల ద్వారా 41 యూనిట్ లు ఋణ సదుపాయం పొందే అవకాశం ఉందని వరదయ్యపాలెం ఎంపీడీఓ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. 41 యూనిట్ లకు గాను 196 దరఖాస్తులు అందినట్టు ఆయన తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక ప్రక్రియ సంబందిం చిన బ్యాంకు మేనేజర్ లతో కలసి 21-2-2025 తేదీన, వరదయ్యపాలెం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉదయం 10:30 గంటల నుండి ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న వారు తప్పక హాజరు కావాల న్నారు.దరఖాస్తు దారులు ఎంపిక ప్రక్రియ కు హాజరు అయ్యే సమయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల,ఆదాయ ధ్రువీ కరణ పత్రములు, బ్యాంకు పాస్ బుక్, విద్యార్హత ధ్రువీకరణ (ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్)(ఒరిజినల్స్)తో హాజరు కావాలని అన్నారు.

## చిత్తూరులో అనిమల్ బర్త్ .....

# కంట్రోల్ కేంద్రం ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

### మొదటిసారి చిత్తూరులో అందుబాటులోకి ఏబీసీ కేంద్రం

### వీధి కుక్కల జనాభా నియంత్రణకు పటిష్ట చర్యలు -: కలెక్టర్ సుమిత్ కుమార్


### ప్రజలకు ఉపయోగపడే మంచి పని: ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: వీధి కుక్కల జనాభా నియంత్రణ కోసం చిత్తూరు నగరపాలక సంస్థ వాహనాల షెడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "అనిమల్ బర్త్ కంట్రోల్" కేంద్రాన్ని (ఏబీసీ) జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. రూ.15 లక్షలు కలెక్టర్ గారి ప్రత్యేక నిధులతో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు, వ్యాక్సినేషన్ చేయడానికి అవసర మైన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ.. చిత్తూరు నగర పాలక పరిధిలో సుమారు 7-8 వేల వీధి కుక్కలు ఉన్నట్టు అంచనా ఉందని.. వీటి జనాభాను నియంత్రించకుంటే భవిష్యత్తు లో మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున.. నగరపాలక పరిధి లో రూ.15 లక్షల వ్యయంతో ఏబీసీ కేంద్రా న్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. గతం లో వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయాల్సిన సందర్భంలో తిరుపతిలోని ప్రైవేట్ వైద్యులు, ఎన్జీవోల మీద ఆధార పడాల్సి వచ్చేదని.. ఈ కార్యక్రమం అమలులో జాప్యం జరుగుతున్నందున..చిత్తూరు లోనే మొదటిసారిగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాబోయే రెండు ఏళ్లలో సుమారు 5 - 6 వేల కుక్కలకు ఈ కేంద్రం లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, వాక్సి నేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వీధి కుక్కల జనాభాను నియంత్రించ వచ్చని చెప్పారు. ఆపరేషన్లు నిర్వహించడంపై జిల్లాలోని పశు వైద్యులు పదిమందికి రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనీలచే శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆపరేషన్ల నిర్వహణకు సంబంధించి మొత్తం డేటాను ఆన్లైన్ ద్వారా నిర్వహించాలని, పశుసంవర్ధక శాఖ అధికారులు, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను విజయవంతంగా చేపట్టా లన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ముఖ్యమైన ఇలాంటి మంచి పనులు చేయడంలో కలెక్టర్ గారు ఎంతో ముందుంటారని అభినందించారు. నగరంలో కుక్కల జనాభాను నియంత్రించడం ద్వారా మనుషులకు చాలా మేలు జరుగుతుందన్నారు. నగరపాలక పరిధిలోని అన్ని వార్డులలో నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకొని వీధి శునకాల జనాభాను నియంత్రించడానికి కృషి చేయాలన్నారు. ఫలితంగా స్థానిక ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఏబీసీ కేంద్రంలోని విభాగాలను, ఆపరేషన్ విధానాలను పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, పశుసం వర్ధక శాఖ జెడి డా.ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏడీ డా.చంద్రశేఖర్, నగరపాలక, పశుసంవర్ధక శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినిని ఆదుకున్న మంత్రి సత్య కుమార్

### మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ తులసి



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కళాశాల విద్యార్థిని భవ్యశ్రీని ఆదుకున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బాధిత కుటుంబ సభ్యులతో పాటు బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ తులసి, బి జె యం జిల్లా కార్యదర్శి వెంకటాద్రి లు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే.....చిత్తూరు జిల్లా,పలమనేరు నియోజకవర్గంలో మురారి పల్లి గ్రామానికి చెందిన భవ్య శ్రీ ఒక ప్రవేటు కలశాలలో చదువుతోంది.ఈ అమ్మాయి తండ్రి నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి,వ్యావసాయం,కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. దురదృష్ట వసత్తు ఫిబ్రవరి 6 సాయత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.భవ్య శ్రీ కాళ్ళు చేతులు విరగడం తో పాటు ఊపిరితిత్తులు, లివర్ దెబ్బతిన్నాయి. ప్రస్తుతం కుప్పం పి ఈ ఎస్ మెడికల్ కళాశాలలో ఐసీయూ లో చికిత్స పొందుతూ ఉంది.అమ్మాయి పరిస్థితి విషమంగా ఉంది.విషయం తెలుసుకున్న చిత్తూరు స్వాబియంబిన భారత్ అభియాన్ జిల్లా కన్వీనర్ మరియు బీజేవైఎం రాష్ట్ర నాయకుడు యూఎస్ ఉమా మహేష్,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ గారి చొరవతో సహాయ మరియు సహకారం తో భవ్య శ్రీ కి ఆపరేషన్ విజయవంతం అయ్యింది.అందుకు గాను భవ్య శ్రీ తల్లి తండ్రులు మంత్రి వర్యులు కి ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి, బీజేఎం జిల్లా కార్యదర్శి వెంకటాద్రిలకి వాళ్ల తల్లి తండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యానికేతన్ సంస్థచే ....

# 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్ల వితరణ..



వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: చిత్తూరు జిల్లా వి.కోట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యా ర్థులకు విద్యానికేతన్- సీవీఆర్ఎం కళాశా లల యాజ మాన్యంచే పరీక్షోపకారాలైన ప్యాడ్లను,పెన్లను అందజేసింది. గురువారం వికోట బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు, బంగ్లావూరు,పాముగానిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లను బహుకరిస్తూ మార్చి నెలలో జరుగ బోయే పదవ తరగతి పరీక్షల్లో తీసుకోవాల్సిన మెలుకువల గురించి అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సి పల్ మునిరత్నం, అడ్మిషన్స్ పీఆర్వో తుకా రామ్ చక్కగా వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యానికేతన్- సీవీఆర్ఎం సంస్థల లో కార్పొరేట్ స్థాయి కళాశాల విద్యను అతితక్కువ నామమాత్రపు ఫీజులతో అందించ నున్నట్లు వారు తెలిపారు. వి.కోట,బైరెడ్డిపల్లి,రామకుప్పం, శాంతీ పురం,కుప్పం మండలాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు యాజ మాన్యం ఓ ప్రకటనలో తెలియజేశారు. వి.కోట పట్టణంలోని విద్యార్థిని, విద్యార్థు లకు రోజూ సాయంత్రం 8 గంటల వరకు స్టడీ అవర్స్ సైతం నిర్వహించి వారి అభ్యు న్నతికి కృషి చేయనున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతమైన వికోట నుంచి ప్రతి ఏటా వందల మంది నాణ్యమైన, అత్యున్నత విద్యకోసం తిరుపతి,విజయ వాడలకు వెళ్తారని వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి అనుభవజ్ఞులైన అధ్యా పకులను నియమించి విద్యను అంది స్తామన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి కార్పొరేట్ కళాశాలల్లో లక్షలు పెట్టి చది వినా రాని రాష్ట్ర స్థాయి ర్యాంకులు..... (యస్మిత మొదటి సంవత్సరం ఎంపిసి 470 కి 465 , సానియా బైపీసీ 440కి 435 )గతంలో విద్యానికేతన్ కు వచ్చా యని పాఠశాల విద్యార్థులకు గుర్తుచేశారు. సివి ఆర్ ఎం కళాశాలలో బాలురకు (ఇంటర్) హాస్టల్ వసతి,విద్యానికేతన్ కలశాలలో బాలికలకు హాస్టల్ వసతి కలవని తెలిపారు. ఈ అవకాశాన్ని మన ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కళాశాలల యాజమాన్యం డా. దామోదర్ రెడ్డి, గణేష్ రెడ్డి, డా.సతీష్ విద్యార్థుల తల్లిదండ్రులకు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు.

## తన చెంతకు వచ్చి సహాయం కోరితే నేనున్నానంటూ .....


# నిండు మనసారా దీవించిన పురోహితులు రాజశేఖర్ దీక్షితులు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 20: నిండు మనసు.. తన శక్తి మేరకు సమాజానికి సేవ చేయాలని సంకల్పం.. వృత్తి పురోహితుడైన. తన చెంతకు వచ్చి సహాయం కోరితే నేనున్నానంటూ మనసారా దీవించి చేదోడుగా నిలిచే సద్గుణం ఆ స్వామి సొంతం... ఆ స్వామి రాజశేఖర్ దీక్షితులు. చిత్తూరు జిల్లా పులిచెర్ల కు చెందిన రాజశేఖర్ దీక్షితులు ప్రధాన అర్చకులు.. తన వద్దకు వచ్చిన ఒక జంటకు ఉచితంగా కల్యాణోత్సవం నిర్వహించి మనసారా ఆ జంటకు ఆశీస్సులు అందించారు. సదుం మండలం చెందిన గంగరాజు. చంద్రగిరి మండలం చెందిన లక్ష్మీ శ్రావణి నిరుపేద కుటుంబానికి చెందినవారు. పెళ్లి చేసుకోవాలనుకున్న అందుకు తగ్గ స్తోమత లేకపోవడం స్వామి విషయం తెలియడంతో పులిచెర్లకు వచ్చి స్వామికి తమ పరిస్థితి తెలియజేసి వివాహం జరిపించాలని కోరారు. అందుకు స్వామి అంగీకరించి తమ ఇంటి ఆవరణంలో గంగమ్మ గుడిలో ఆ జంటకు వివాహం జరిపించారు. వివాహానికి అవసరమైన బట్టలు తాళిబొట్టు భోజనం అన్ని స్వామి సమకూర్చి కళ్యాణం జరిపించారు. ఆ జంట. ఆనందముతో స్వామికి మనసారా కృతజ్ఞతలు తెలిపారు.

## శిక్షలు,చర్యలు,ప్రభుత్వ అధికారుల కే.....

# నా రాజకీయ నాయకులకు వర్తించవా




పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయతీలో జరిగిన అవినీతిని వెలికి తీయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, టిఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం పీలేరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యా లయం ముందు విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారులను సస్పెండ్ చేశారు కానీ పీలేరు గ్రామపంచాయతీ ఏర్పడి 72 సంవత్స రాలు అవుతున్న దాదాపు 12 మంది సర్పంచులు మారిన ఏ ఒక్కరూ చేయని విధంగా ఈ సర్పంచ్ అవినీతికి పాల్పడు తూ అధికారుల పైన పెత్తనం చెలాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడు తున్నాడని వారు అన్నారు.ఇంత జరుగు తున్నా ఇతని మీద రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు వెంటనే పేద ప్రజలు సొమ్ములు కాజేసిన సర్పంచ్ పైన చర్యలు తీసుకుని కాజేసిన సొమ్మును పంచాయితీ ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో నిరా హార దీక్షలు చేస్తామని వారు హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ సహాయ కార్యదర్శి నరసింహులు ఏఐటీ యూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ఆయమ్ములు, యశోద, రైతు సంఘం నాయకుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు

## అట్టహాసంగా జరిగిన....

# సమీక్షా సమావేశం



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్ర 20: శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమీక్ష సమావేశం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారీగా బైకులు, కార్ల ర్యాలీతో అట్టహాసంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా డీసీసీ బాలగురవం బాబు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ యొక్క విశిష్టతను , కాంగ్రెస్ పార్టీ నీ ప్రజల్లోకి ఏ విధంగా తీసుకువెళ్లాలి ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతూ వారికి అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీకి పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేసేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాటుపడాలని పిలుపునివ్వడం జరిగినది. నియోజకవర్గ సమన్వయకర్త మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలకు చేరువుతుందని కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అని కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి సంస్కరణలను తెలియజేస్తూ వాటిని ప్రజలకు తెలియజేసేలా మన కార్యాచరణ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, ఉపాధ్యక్షులు శబరి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, ఓబీసీ సెల్ చైర్మన్ భాస్కర్, కేకేసి చైర్మన్ చిరంజీవి,ఎస్టీ సెల్ చైర్మన్ నాయక్, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ చెరుకు తోట, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు జె సురేందర్ రెడ్డి, రహంతుల్లా, బాబు, ఫక్రుద్దీన్, జూమ్లేష, మహమ్మద్ ఉమర్, అల్తాఫ్, సలీం, సహమీర్, కరీముల్లా, యానాది నవీన్ కుమార్, నరసింహులు, గుణశేఖర్, బాబు, చందు, అజిత్, నాగరాజు, అరుణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# విజన్ 2047 ప్రణాళికలు సిద్ధం





వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రారంభమైన పి4 సర్వే అందులో భాగంగా ఇందిరా నగర్ లో పి4 సర్వే. పాల్గొన్న ఎం పీడీ ఓ ప్రసాద్. వరదయ్యపాలెం మండలం, ఇందిరానగర్ పంచాయతీ లో పి4 సర్వే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్,ఏఎస్ఓ,ఈఓపిఆర్డి చిరంజీవి, డిజిటల్ అసిస్టెంట్ యామిని పాల్గొన్నారు. పి4 సర్వే ఏ పథకంకు వర్తించినది కాదు. సేకరించిన డేటా ఆధారంగా,గృహ విని యోగ నిర్వహణ,ఇంటి అవసరాలకు అనుగుణంగా ప్రయివేట్ రంగంతో కలిసి ప్రత్యేక ప్రాజెక్టులు అమలు చేయబడు తాయి. అంతే కాకుండా ప్రభుత్వం సమర్ధం గా ప్రణాళికలు రూపొందించేందుకు ఖచ్చిత మైన డేటా అందించడం కొఱకు ఉపయోగపడుతుంది.వలస వారిని గుర్తిం చవచ్చు.వ్యవసాయ భూమి కలిగిన వారు, వ్యవసాయ కూలీలు, పెన్షన్ పొందుతన్న వృద్ధులు, అద్దె ఆదాయం పొందుతున్న వారిని గుర్తించవచ్చు. కచ్చా ఇల్లు, పక్కా ఇల్లు గుర్తించడం జరుగుతుంది.ఆస్థి యాజ మాన్యం,పట్టణ ఆస్తులు,వానిజ్యేతర నాలుగు చక్రాల వాహనాలు,త్రాగూనీటి అందుబాటు,విధ్యుత్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యక్ష ధ్రువీకరణ చేయవచ్చు.

## శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వం విప్,ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: వెదురుకుప్పం మండలం మాంబేడు పంచాయతీలో వెలిసిన కొండమల్లేశ్వరరావు స్వామి దేవాలయంలో ఈ నెల 26వ తేదీన శివరాత్రి మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించాలని ప్రభుత్వం విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం. థామస్ ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు మాంబేడు పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ యాదవ్ గ్రామ కమిటీ కార్యదర్శి యుగంధర్ మరియు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్.

## శ్రీ మద్గుండాల మల్లేశ్వర స్వామి ..... పోస్టర్లను ఆవిష్కరించిన నల్లారి.

### మద్గుండాల మల్లేశ్వర స్వామి దేవస్థానం నూతన ఉత్సవ కమిటీ చైర్మన్ గా జ్యోతాల మురళి



పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తలుపుల గ్రామంలో ఈనెల 27న జరగనున్న శ్రీ మద్గుండాల మల్లేశ్వర స్వామి ఆలయ ఉత్సవానికి గ్రామ ప్రజలు, టిడిపి శ్రేణులతో పోస్టర్లు పాంప్లెట్లు విడుదల చేసిన తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.ఈనెల 27న జరగనున్న ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డిని గ్రామస్తులు ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందజేశారు.

## భక్తులకు నిస్వార్థంగా ..... సేవలందించండి

### శ్రీకాళహస్తి డి.ఎస్.పి లక్ష్మి నరసింహమూర్తి



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: శ్రీకాళహస్తి రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ నిస్వార్థంగా సేవలందించాలని శ్రీకాళహస్తి డి.ఎస్.పి లక్ష్మీనరసింహమూర్తి కోరారు. స్థానిక సరస్వతి బాయ్ పురపాలక ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జరుగుతున్న గైడ్ కెప్టెన్ల ట్రైనింగ్ కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి లక్ష్మీ నరసింహమూర్తి మాట్లాడుతూ సైబర్ నేరాలు, సెల్ ఫోన్ల వినియోగం వల్ల జరిగే అనర్థల గురించి అయన అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లీడర్లు ట్రైనర్ శకుంతలమ్మ, ట్రైనర్ ధనలక్ష్మి, కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, రాష్ట్ర సహాయ కార్యానిర్వాహక కమీషనర్ ఎన్. కోటేశ్వరరావు, జిల్లా క్వారర్ మాస్టర్ మునిరత్నం, యూత్ కమిటీ చైర్మన్ అజారుద్దీన్, డిఓసీ సతీ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## అరెస్ట్ లకు సిద్దంగా ఉండండి...

విజయవాడ : వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీ నేతలకు కీలక సందేశం ఇచ్చినట్లయింది. మిగిలిన నేతలు కూడా జైలుకు వెళ్లే అవకాశాలు లేకపోలేదని, మానసికంగా సిద్ధమవ్వాలని కూడా ఆయన పరోక్షంగా చెప్పినట్లయింది. నిన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించేందుకు విజయవాడ జిల్లా జైలుకు వచ్చిన ఆయన మాట్లాడిన మాటలు ఈ సంకేతాలు పంపినట్లయింది. కొడాలి నాని, దేవినేని అవినాష్ పేర్లను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించి చంద్రబాబు, లోకేష్ లు వీరి అరెస్ట్ లకు కూడా సిద్ధపడతారని చేసిన కామెంట్స్ ఇప్పుడు పార్టీలోనే కాదు బెజవాడ రాజకీయాల్లోనూ చర్చనీయాంశమయ్యాయి. సొంత సామాజికవర్గం నేతలు తమకు మద్దతు ఇవ్వకపోతే చంద్రబాబు ఊరుకోరని, అరెస్ట్ చేస్తారని జగన్ అన్నారంటే తర్వాత లిస్ట్ లో వీరిద్దరూ ఉన్నట్లేనని పార్టీ నేతలు కూడా దాదాపుగా ఫిక్స్ అయినట్లే కనపడుతుంది.. అయితే అరెస్ట్ అవ్వడం వంటివి సాధారణంగానే చూడాలని జగన్ పర్యటనలో కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు కూడా అదే అర్థం చెబుతున్నాయి. అంటే తాము అరెస్ట్ కు సిద్ధంగా ఉన్నామని వారు చెబుతున్నారు. తాను యాక్టివ్ గా లేనని ప్రచారం జరుగుతుందని, అజ్ఞాతంలోకి వెళ్లానని కొందరు పనిగట్టుకుని సోషల్ మీడియాలో, ప్రధాన మీడియాల్లో వార్తలు పోస్టు చేస్తున్నారని, కానీ అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఎలా ఉంటామని ఆయన ప్రశ్నించారు. తన చుట్టూ ఉన్న న్యాయవాదులను చూపించి వీరున్నారుగా వారు చూసుకుంటారులే అని అన్నారు. రెడ్ బుక్ అనేది తాను చూడలేదని, అయినా ఏ బుక్కు తమను ఏం చేయలేమని, తాము జగన్ ను వదిలి వేరే పార్టీలోకి అడుగు పెట్టే ప్రసక్తి లేదని కొడాలి నాని స్పష్టం చేశారు.మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్ కూడా నిందితుడిగా ఉన్నారు. అవినాష్ పై కేసు నమోదు చేసిన పోలీసులు లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు. దేవినేని అవినాష్ గత ఎన్నికలకు ముందు టీడీపీ నుంచి వైసీపీలోకి చేరి విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

## పుష్పపల్లకి ఊరేగింపుకు అందరూ సహకరించండి

### సీఐ సోమశేఖర్ రెడ్డి..

వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: పుష్ప పల్లకి సందర్భంగా వికోటలో ట్రాఫిక్ ఆంక్షలు...అడుగడునా సీసీ కెమేరాలతో నిఘా .హద్దు దాటితే చర్యలు..చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చెందోలు, పలమ నేరు డీ ఎస్పీ ప్రభాకర్ ల ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు....శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు ట్రాఫిక్ మళ్లిం పు ...కుప్పం వైపు నుంచి వచ్చే వాహనాలు వైఎస్సార్ సర్కిల్ నుంచి పత్రపల్లి వైపుగా వెళ్లి కొత్త హైవే మీదుగా ప్రయాణించి కస్తూ రినగరం కు చేరుకోవాలి..పలమనేరు వైపు నుంచి వచ్చే వాహనాలు అంబేద్కర్ సర్కిల్ నుంచి బైరుపల్లి క్రాస్ మీదుగా వెళ్లి పాతూరుఅన్నవరం క్రాస్ ౧-వైపు వెళ్లాల్సి ఉంటుంది. సె వీరాంజనేయ స్వామి పుష్ప పల్లకి సేవా సందర్భం గా సాయంత్రం 6 నుంచి శనివారం ఉదయం 6 దాకా టువీలర్....ఫోర్ వీలర్ కాని అంబేడ్కర్ సర్కిల్ ౧వైఎస్సార్ సర్కిల్ లోపలోకి వెళ్లేందుకు అనుమతి లేదని... ఇందుకు ప్రజలు, వాహనదారులు సహక రించాలని వీకోట పట్టణ పోలీస్ వలయా ధికారి సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.అలాగే పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసులు మరియు సీసీ కెమెరాల ద్వారా గట్టి నిఘా ఏర్పాటు




చేసినామని కావున ప్రజలు కానీ, అల్లరి మూకలు కానీ, ఎలాంటి ప్రలోభాలకు కానీ, ప్రేరేపితాలకు కానీ పాల్పడకూడదని అలా ఎవరైనా పాల్పడితే... వారి పైన వెంటనే కేసులు కట్టి భారీగా శిక్షలు ఉంటాయని తెలియజేసినారు.శాంతియుత వాతావ రణంలో భక్తిశ్రద్ధలతో స్వామివారి పుష్ప పల్లకి జయప్రదం చేయాలని ప్రజలకు మరొ క్కసారి పోలీసు వారు విన్నవించినారు.

## సీఎన్ఆర్ నందు..... లింక్డ్ఇన్ సోషల్ నెట్వర్క్ పై అవగాహన సదస్సు

పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: అన్నమయ్య జిల్లా పీలేరు స్థానిక సిఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నందు చెన్నై ఫేస్ ప్రెప్ కంపెనీ వారు లింక్డ్ఇన్ సోషల్ నెట్వ ర్క్ పైన అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగింది.ఫేస్ ప్రెప్ కంపెనీ ట్రైనర్ శ్రీ హరి నారాయణ్ గారు 3 సంవత్సరాల విద్యార్థులకు లింక్డ్ ఇన్ పైన ప్రీమియం అకౌంట్ ఎలా క్రియేట్ చేసుకోవాలి. ప్రీమి యం అకౌంట్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఎలా విద్యార్థులు నేర్చుకోవాలి.. అలాగే, జాబ్ కెరీర్ కి లింక్డ్ ఇన్ ఎలా దిగడపడుతాది అని ఈ ప్రోగ్రాం ద్వారా తెలియపరిచారు.ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న విద్యార్థులకు ఉచితంగా 3 నెలల ప్రీమి యం అకౌంట్ క్రియేట్ చేసి ఇవ్వడం జరిగినది. మామూలు గా ఒక నెల లింక్డ్ ఇన్ ప్రొఫైల్ ఉపయోగించాలి అంటే రూ2000/- అవుతాది. అలాంటిది ఫేస్ ప్రెప్ కంపెనీ లింక్డ్ ఇన్ భాగస్వామిగా 3 నెలలు అంటే సుమారు



రూ6000/- విద్యార్థులకు ఉచిత సబ్ స్క్రిప్షన్ ఇవ్వడం వలన దాదాపు 170 కోర్సులు లింక్డ్ ఇన్ ద్వారా ఉచితంగా నేర్చుకొనే అవకాశం కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత సి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడు తూ ప్రస్తుతం మంచి ఉద్యోగం సాధించడా నికి లింక్డ్ ఇన్ అనేది ప్రథమ స్థానంలో వుంది, ఈ సోషల్ నెట్వర్క్ ద్వారా చాలా మల్టీ నేషనల్ కంపెనీ ల హెచ్ ఆర్ మేనే జర్ లు అడ్వాన్స్ స్కిల్ ఉన్న విద్యార్థుల కొరకు లింక్డ్ ఇన్ అనేది ఆశ్రయిస్తున్నారు. విద్యార్థులు నేర్చుకొనే ప్రతి స్కిల్ నీ లింక్డ్ ఇన్ ప్రొఫైల్ లో నమోదు చేసుకోవడం వలన మంచి శాలరీ వున్న ఉద్యోగాలు పొందవచ్చు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.లావణ్య,స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరం

### డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: శ్రీకాళహస్తి విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరమని ప్రముఖ సంఘ సేవకులు, డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. శ్రీకాళహస్తి మండలం తొండమనాడు, ఎగువవీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం ఆయన 95మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అత్యధికులు పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు ఉంటారన్నారు. పేదరికం ఎలా ఉంటుందో తనకు బాగా తెలుసునని. అందుకే తాను ప్రతి యేటా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్య, పరీక్ష సామాగ్రి అందచేస్తూ తనవంతు సహకారం అందిస్తున్నానని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కోటేశ్వరబాబు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది నేడు ఎన్నో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఈ సందర్భంగా ఆయన ఉదాహరణలతో వివరించారు. పేదరికం జయించాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లలను పాఠశాలకు పంపుతారన్నారు. వారి ఆశ, ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు చదవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి ఎంతో కీలకమైందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించేది ఈ తరగతే అన్నారు. అందుకే పదవ తరగతి విద్యార్థులు పట్టుదల, ఇష్టంతో చదివి తాము అనుకున్న గమ్యం చేరుకోవాలని కోటేశ్వరబాబు సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే... తమ భవిష్యత్తుకు బంగారు బాట పడటమే కాక



పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందన్నారు. ఈ దిశగా విద్యార్థులు చదవాలని యల్లంపాటి కోటేశ్వరబాబు కోరుకున్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు భవిష్యత్తులో కూడా తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబును పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించడంతో పాటు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తొండమనాడు ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఎగువవీధి ప్రధానోపాధ్యాయురాలు ఆర్ వి ఎస్ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 8 కిలోల గంజాయి పట్టివేత నిందితుడు అరెస్టు

సత్యవేడు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 20: తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణం ఆంధ్ర సరిహద్దు మాధవపాకం మార్గం వద్ద స్థానిక పోలీస్ అధికారులు 8 కిలోల గంజాయి,మొబైల్ ఫోనుతో పాటు నిందితుడు బాలమురుగన్ (43)ను అరెస్ట్ చేశారు.నిందితుడుతో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని గురువారం సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా ఎస్సై రామస్వామి మాట్లాడుతూ మాదర్పాకం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టమన్నారు.ఎర్రటి బ్యాగును చేతిలో పెట్టుకొని అక్కడ ఓ వ్యక్తి తిరుగుతుండగా అనుమానంతో దగ్గరకు పిలిపించుకొని తనిఖీ చేసామన్నారు.దీంతో ఎర్రటి బ్యాగ్లోని గంజాయి బయటపడింది అన్నారు.ఈ నేపథ్యంలో నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ చేసామన్నారు.వైజాగ్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి సత్యవేడు మీదుగా చెన్నైకు వెళ్తున్నట్టు విచారణలో తేలింది అన్నారు. పైగా నిందితుడు బాలమురుగన్ పాండిచ్చేరికి చెందిన వాసిగా గుర్తించామన్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 80000 రూపాయలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.దీనిపై కేసు నమోదు చేసి నిందితున్ని కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు ఈ సందర్భంగా ఎస్సై రామస్వామి పేర్కొన్నారు.కాగా



నిందితుడు బాలమురుగన్పై వైజాగ్ పోలీస్ స్టేషన్ లో కూడా కేసులు నమోద యిందన్నారు.గంజాయిని అక్రమంగా తరలించిన,వినియోగించిన చట్టపర చర్యలు తప్పవని ఆయన హెచ్చరిం చారు. ముఖ్యంగా గంజాయి మత్తులో పడి యువత వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.

## ఏపీలో హాట్ పాలిటిక్స్...

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు. మంగళవారం జైల్లో వంశీని పరామర్శించారు. బుధవారం గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లారు. అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సంతోషంగా లేరని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం జరగడం లేదని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ధ్వజమెత్తారు. వైయస్‌ఆర్‌సీపీ హయాంలో రైతులకోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ కనపడకుండా పోయాయి. గ్రామాల్లో ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మా ప్రభుత్వ హయాంలో ఇతర పంట కొనుగోళ్లకు రూ.7,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి రైతునూ ఆదుకున్నాం. నేడు కల్తీ విత్తనాలు, ఎరువులు బ్లాక్‌లో కొనాల్సినపరిస్థితి.? ఈకొత్తప్రభుత్వం వచ్చన తర్వాత పెట్టుబడి సాయం రావడం లేదని, సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయారని జగన్ మండిపడ్డారు. కల్తీ విత్తనాలు సరఫరా ప్రభుత్వమే చేస్తోందని ఆరోపించారు. మిర్చి రైతుల కష్టాలు చంద్రబాబుకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు అండగా వైసీపీ పోరుబాట పడుతుందన్నారు జగన్.టూర్ తర్వాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన జగన్ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో మొన్నటి వరకు ధాన్యం రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడు మిర్చి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు వచ్చినప్పటి నుంచి రైతులను పట్టి పీడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో క్వింటా ధర రూ.21-27 వేలు పలికిందని ఇప్పుడు రూ.8-11వేలకు పడిపోయిందన్నారు. ఈ ఏడాది తెగుళ్లు కారణంగా మిర్చి పంట దిగుబడి పడిపోయిందని ఎకరాకు పది క్వింటాళ్లకు మించి రాలేదన్నారు. కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ముఖ్యంగా కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లా రైతులు మరిన్ని ఇబ్బందు పడతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. దీనిపై రివ్యూ కూడా చేయలేదన్నారు. రైతులకు సాయం చేయకపోగా తాము తీసుకొచ్చిన విప్లవాత్మక పథకాలు కూడా మూల పడేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం ఘాటుగా రియాక్ట్ అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు కనీసం అడుగు బయట పెట్టని వ్యక్తి ఇప్పుడు ఏదో రాజకీయం చేయడానికి బయటకు వస్తున్నారని అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ చేసిన కామెంట్స్ చూస్తుంటే మానసికస్థితి సరిగా లేదని అర్థమవుతుందని ధ్వజమెత్తారు. జగన్ చెప్పే అబద్దాలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌కు పని లేకపోవడంతోనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయం కోసం జగన్ చేసిందేంటని ప్రశ్నించారు. దీనికి తోడు భారీగా బకాయిలు పెట్టి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఇద్దరీ ప్రజల పట్ల చిత్త శుద్ధి లేదని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్నికల హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవడం తెలియడం లేదని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా జగన్‌కు లేదని మండిపడ్డారు.

## ఎట్టకేలకు... ప్రభల తీర్థానికి గుర్తింపు

కాకినాడ : నాలుగు శతాబ్ధాల నాటి ఉత్సవమది. ఎన్నో తరాల నుంచి సంప్రదాయంగా కొనసాగిస్తోన్న మహోత్సవం. నేటికీ ఏ మాత్రం తగ్గని భక్తిపారవశ్యం. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని ఏటా జరిగే తీర్థమహోత్సవం. అదే జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే ఈ ప్రభల తీర్థమహోత్సవం ఎంతో ప్రత్యేకం. పచ్చని తీవాచీ పరిచినట్లుగా ఉండే కోనసీమ నేలపై జరిగే ఈ వేడుక చూసేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులు తరలి వస్తారు. అద్భుత ఘట్టం కోసం ఎదురు చూస్తు ఉంటారు. ఇప్పుడు ఈ ఉత్సవం రాష్ట్ర పండుగగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్మన్ పి.తేజస్వి ఈ మధ్య సమావేశమయ్యారు. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించాలని ఓ నివేదిక అందించారు. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చినట్టు ఆమె తెలిపారు. దీనిపై కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అంబాజీపేట మండల పరిధిలోకి వచ్చే జగ్గన్నతోట కేవలం ఖాళీ కొబ్బరి తోట మాత్రమే. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని కనుమ రోజున జరిగే ఈ వేడుకకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. ఏకాశ రుద్రులుగా పిలిచే ప్రభలు అక్కడికి తరలిరాగా వారిని సమావేశపరిచి తిరిగి వెళ్లిపోవడమే ఈ తీర్థమహోత్సవంలోని ప్రధాన ఘట్టం. కేవలం తీర్థమహోత్సవం రోజునే అక్కడ ఇసుక వేస్తే రాలనంత మంది భక్తులు తరలి వస్తారు. ఇది నాలుగు శతాబ్ధాలుగా జరుగుతుండగా ఇక్కడికి తీసుకువచ్చే ప్రభలను భుజాలపై మోసుకురావడం, పంటచేలు, కౌశిక కాలువలను దాటించుకుంటూ రావడం మరో ప్రత్యేకం.. మకర సంక్రమణ ఉత్తరాయణ మహా పుణ్యకాలంలో కనుమ నాడు కోనసీమలోని మొసలిపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే ఏకాదశ రుద్రుల సమాగమం ప్రాచీనమైనది. ప్రాచీన కాలంలో మొట్టమొదటిగా ఈ తోటలోనే ఈ పదకొండు గ్రామాల రుద్రులు సమావేశమయ్యారని ప్రతీతి. ఈ తోటలో ఏ విధమైన గుడి గానీ, గోపురం గానీ ఉండదు. ఇది పూర్తిగా కొబ్బరితోట. ఈ ఏకాదశరుద్రులు సంవత్సరానికి ఒకసారి ఇక్కడ సమావేశం అవ్వడంతో ఈ తోట విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఏకాదశరుద్రుల కొలువు. హిందూధర్మశాస్త్రాల ప్రకారం.. ఏకాదశరుద్రులు ఒక్కచోటకొలువు తీరేది ప్రపంచం మొత్తం మీదా ఒక్కచోటే అదీ వేదసీమ అయినటువంటి కోనసీమలోనే అంటారు. లోక కల్యాణార్ధం ఈ పదకొండు గ్రామాల శివుళ్లు జగ్గన్నతోటలో సమావేశమై లోక విషయాలు చర్చిస్తారని ప్రతీతి. సుమారు 425 సంవత్సరాల క్రితం నుంచి ఈ సంప్రదాయం ఉందనీ తీవ్రమైన పరిస్థితులు వచ్చిన 17వ శతాబ్ధంలో ఈ 11 గ్రామాల రుద్రులు ఈ తోటలోనే సమావేశమై లోక రక్షణ చేపట్టారని అంటారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతీ ఏటా కనుమ రోజు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఈ రుద్రులను ఒక్కచోట చేర్చుతారు ఈ గ్రామస్తులు. సంస్థానదీశులైన శ్రీరాజావత్సవాయి జగన్నాధమహారాజుకు చెందిన ఈ తోట జగ్గన్నతోట అనే పేరుతో స్థిరపడింది.జగ్గన్నతోట ప్రభల తీర్థానికి అరుదైన గుర్తింపు లభించింది. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'ఉత్సవ్' విభాగంలో ఈవెంట్ అండ్ ఫెస్టివల్స్ జాబితాలో స్థానం దక్కింది. గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ ఏకాదశ రుద్రప్రభల తీర్థం విశిష్టతపై ప్రధాని నరేంద్ర మోదీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ శెఖావత్‌కు లేఖ రాయగా, కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఈ గుర్తింపునిచ్చింది.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036